38

# చివరి బూర

## (11:14-19)

మొదటి ఏడు బూరలు త్వరత్వరగా ఒకదానివెంట మరొకటి మోగింపబడ్డాయి. నాల్గవ బూర తరువాత, యోహాను చూస్తూ ఉండగా "ఆకాశమధ్యమున ఒక పక్షిరాజు ఎగురుచు – బూరలు ఊదబోవుచున్న ముగ్గురు దూతల బూరల శబ్దములనుబట్టి భూనివాసులకు అయ్యో, అయ్యో, అయ్యో, అని గొప్ప స్వరముతో చెప్పుట విన్నాడు" (8:13). అయిదవ బూర మూడు "అయ్యోలలో" ఒకదాన్ని పరిచయం చేసింది: అగాధములోనుండి బయలు వెడలిన బాధించు మిడతలు. తరువాత రెండవ ప్రకటన వచ్చింది: "మొదటి శ్రమ గతించెను; ఇదిగో మరి రెండు శ్రమలు ఇటుతరువాత వచ్చును" (9:12). దీనివెంట ఆరవ బూర వచ్చింది: "నరకమునుండి వచ్చిన గుర్రపు రౌతులుగా" నలుగురు దూతలు మారారు.

ఆ భయంకరమైన సైన్యం దృష్టిలోనుండి అంతర్ధానమౌగా, మనము ఏడవ బూరకు – మూడవ అయ్యోకు సిద్ధమైయున్నాం. దానికి మారుగా, విరామ సమయం ఒకటి ఏర్పడింది. ఇందులో అయిదు పాఠాలు కవర్ చేయవలసి వచ్చింది. ఇంత దీర్ఘ విరామ సమయం ఉన్నప్పటికి, చివరి బూరను మరిచేలా మనం అనుమతింపబడలేదు. దూత, "ఇక ఆలస్యముండదు గాని యేడవ దూత పలుకు దినములలో … దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్త ప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చెప్పెను" (10:6బి, 7ఎ).

దాదాపు రెండు అధ్యాయములవరకు, చేతిలో పరికరముంది, ఊద సిద్ధంగా ఉన్నాడు, ఏడవ దూత వేచియుండేలా చేయబడ్డాడు. కడకు, 11వ అధ్యాయపు ముగింపు సమీపించినప్పుడు, మనం ఎదురు చూస్తున్న ప్రకటనను వింటాం: "రెండవ శ్రమ గతించెను; ఇదిగో మూడవ శ్రమ త్వరగా వచ్చుచున్నది" (11:14). ఎట్టకేలకు, "ఏడవ దూత బూర ఊదినప్పుడు; …" (11:15ఎ).

మన ఊహల్లో కర్ణ కఠోరమైన ప్రతిధ్వనుల నోట్సుతో, బయలుపరచబడే భయానకమైన వాటికొరకు వేచియుందాం: ఇంతవరకు, ప్రతి బూర ధ్వని దృశ్యం ముందటి దానికంటె కఠోరంగా ఉంది: రక్తముతో మిళితమైన వడగండ్లును అగ్నియు (8:7), నీరు రక్తంగాను, నీరు విషంగాను మారిపోయింది (8:8-11), విశ్వం చీకటి మయమవ్వడం (8:12), బాధాకరమైన మిడతలు (9:1-11), నరకతుల్యమైన సైన్యం (9:13-19), ఏ భయంకరమైన విపత్తులు చివరిదియు మూడవదియునైన బూర బయలు పరుస్తుందో?[1]

లేఖనాలలో "కడపటి బూర" మ్రోగడంతో క్రీస్తు రెండవ రాకడ సంబంధం కలిగియుంది (1 కొరింథీయులకు 15:52; KJV):

> మరియు ఆయన గొప్ప బూరతో తన దూతలను పంపును. వారు ఆకాశము యొక్క ఈ చివరనుండి ఆ చివరవరకు నలుదిక్కులనుండి ఆయన ఏర్పరచుకొనినవారిని పోగుచేతురు (మత్తయి 24:31; 1 థెస్సలొనీకయులకు 4:14-17 చూడు).

ఆ సమయంలో, "ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడ పరలోకమునుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై, దేవునినెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడనివారికిని ప్రతిదండన చేయునప్పుడు ..." (2 థెస్సలొనీకయులకు 1:7-9).

మనం దేనికైనా సిద్ధమేనని (మనం తలంచుతాం), కాని ఏడవ బూర ఊదడం వెంట వచ్చే విజయోత్సవపు దృశ్యం ఆశ్చర్యంలో మనలను దింపవచ్చు:

> ఏడవ దూత బూర ఊదినప్పుడు పరలోకములో గొప్ప శబ్దములు పుట్టెను. ఆ శబ్దములు – ఈ లోక రాజ్యము మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యము నాయెను; ఆయన యుగయుగములవరకు ఏలుననెను. అంతట దేవునియెదుట సింహాసనాసీనులగు ఆ యిరువది నలుగురు పెద్దలు సాష్టాంగపడి దేవునికి నమస్కారము చేసి – వర్తమానభూతకాలములలో ఉండు దేవుడవైన ప్రభువా, సర్వాధికారీ, నీవు నీ మహాబలమును స్వీకరించి యేలుచున్నావు గనుక మేము నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. జనములు కోపగించినందున నీకు కోపము వచ్చెను. మృతులు తీర్పు పొందుటకును, నీ దాసులగు ప్రవక్తలకును పరిశుద్ధులకును, నీ నామమునకు భయపడువారికిని తగిన ఫలమునిచ్చుటకును, గొప్పవారేమి కొద్దివారేమి భూమిని నశింపజేయువారిని నశింపజేయుటకును సమయము వచ్చియున్నదని చెప్పిరి.
>
> మరియు పరలోకమందు దేవుని ఆలయము తెరవబడగా దేవుని నిబంధన మందసము ఆయన ఆలయములో కనబడెను, ... (11:15-19).

ఈ దృశ్యంలో "అయ్యో" అనే విషయం చేర్చబడియుంది: దుష్టులను నశింపజేయు దేవుని ఉగ్రతను గూర్చి 18వ వచనం పలుకుతుంది. దీనికితోడు, ఏడవ బూర చివరి సగం భాగానికి పరిచయంగా పని చేస్తుంది. అందులో ఏడు ఉగ్రత పాత్రలు చేర్చబడ్డాయి (15, 16 అధ్యాయాలు). అయినప్పటికి, ఈ లేఖన భాగం దేవుని సంకల్పం మరియు దేవుని ప్రజల విజయాన్ని నొక్కి చెప్పుతుంది. అందునుబట్టి మొదటి ఆరు బూరలచే పరిచయం చేయబడిన వింతైన దృశ్యాలకు వెనుక ఉద్దేశమున్నట్టు మనం జ్ఞాపకం చేయబడ్డాం: దేవునికి నమ్మకస్థులైనవారికొరకు దేవుడు తన కార్యాలను జరిగిస్తాడు.

ఏడవ దూత బూర ఊదగా "దేవుని మర్మము" "సమాప్తమగునని" 10వ అధ్యాయంలోని బలిష్ఠుడైన దూత ప్రకటించాడు (10:6బి, 7ఎ). "దేవుని మర్మము" అనే ప్రయోగము "ప్రభువైన యేసు ద్వారా దేవుని విమోచనా సంకల్పాన్ని సూచిస్తుంది."[2] దేవుని విమోచనా ఏర్పాటు "విమోచనా దినంవరకు ముగియదు" (ఎఫెసీయులకు 4:30) – రక్షింపబడినవారు సింహాసనం చుట్టు పోగయ్యేవరకు. ప్రకటన 11:15-19 క్లుప్తమైన, ఆనంద భరితమైన, విమోచింపబడినవారికి వేచియున్న క్షణిక దృశ్యమైయుంది.[3]

ఈ వచనాలు ఆది క్రైస్తవులను ఆదరించడానికిని, నిన్ను, నన్ను బలపరచడానికిని చిత్రింపబడ్డాయి.

## విజయం యొక్క ప్రకటన (11:15, 17)[4]

"ప్రకటన గ్రంథమంతటికి కీలక వచనమని" W. B. West భావించినదానితో ఈ భాగం ఆరంభమౌతుంది:[5] ఏడవ దూత బూర ఊదాడు. "–ఏడవ దూత బూర ఊదినప్పుడు పరలోకములో గొప్ప శబ్దములు పుట్టెను. ఆ శబ్దములు – ఈ లోకరాజ్యము[6] మన ప్రభువు రాజ్యమును[7] ఆయన క్రీస్తు రాజ్యమునాయెను;[8] ఆయన[9] యుగయుగముల వరకు ఏలుననెను" (15 వ.).

4, 5 అధ్యాయాలలోని సింహాసన దృశ్యానికి మనం తిరిగి వచ్చాం. ఆ "గొప్ప ధ్వనులు" ఆ నాలుగు జీవులవి కావచ్చు (4:6–9) లేదా అందరు కలిసి పాడిన పరలోకపు గీతము కావచ్చు (5:11, 12; 7:9, 10). ఎవరు పలికారు అనేది పలుకబడిన మాటలంత ప్రాముఖ్యం కాదు: "ఈ లోకరాజ్యము మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యమునాయెను" అని ధ్వనులు చాటించాయి.

మనం 13వ అధ్యాయం చదివేటప్పుడు, యుగములలో దేవుని ఏలుబడిని ప్రతిఘటించిన లోకరాజ్యాలను గూర్చిన కొంత క్లుప్త సర్వే చేద్దాం. వీటిలో మహా శక్తివంతమైన ఒకటి ప్రకటన వ్రాయబడే సమయంలో ఉనికిలో ఉంది: అది రోమా సామ్రాజ్యం. కీర్తనలు 2:1–5[10] నుండి అప్పుతెచ్చుకున్న భాషలో ఆ రాజ్యముల తిరుగుబాటు 11:18యందు సూచించబడింది: "మరియు దేశాలు ఉద్భవింపసాగాయి." యేసును సిలువ వేయబడడంలో యూదులు రోమీయులు (కుమక్కై) ఏకమైయ్యారు (అపొస్తలుల కార్యములు 4:25–28), కాని దేవుని ఏర్పాటులను ఉద్దేశాలను విఫలం చేయగోరిన ఏ దేశానికైనా, జనానికైనా కీర్తన 2లోని తొలి వచనాలను వర్తింపజేయవచ్చు.

"మానవ చరిత్రలో జనులను ఏలిన అనేక రాజ్యములకు వెనుక[11] ఈ లోకాధిపతి" (యోహాను 12:31)[12] ఏకైక అధికార మూలమైయున్నాడు. 15వ వచనంలో ఉపయోగింపబడినది "లోకరాజ్యము అనేది [ఏకవచనం ]."[13] సమస్తమైన తిరుగుబాటును దేవుడే అణచివేసి "నిరంతరం ఏలుబడిచేసే కాలాన్ని" 15వ వచనం ఎదురు చూస్తుంది. ఇరువది నలుగురు పెద్దలు పల్లవిని ఎత్తినప్పుడు, "దేవుడవైన **ప్రభువా**, సర్వాధికారీ, నీవు నీ మహాబలమును స్వీకరించి యేలుచున్నావు గనుక మేము నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము" అని పలికారు (17 వ.).

15, 17 వచనాలు ఉపదేశింపని రెండు ఆలోచనలను మనం నొక్కి చెప్పవచ్చు: మొదటిది, దేవుడు ఏలుబడి చేయలేదనిగాని క్రైస్తవ యుగాంతంవరకు ఆయన ఏలుబడి చేయరనిగాని అవి బోధించవు.[14] దేవుడు సృష్టిని చేసిన నాటనుండి తన సృష్టియంతటిపైన ఆయన ఏలుబడి చేస్తున్నాడు. (నిర్గమకాండము 15:18; 1 దినవృత్తాంతములు 29:11; కీర్తనలు 10:16; 29:10 చూడు.) మన గత పాఠాలలో, 4, 5 అధ్యాయాలలోని సింహాసనపు దర్శనములో దేవుడు యింకను ఏలుతూ, వశపరచుకొంటున్నాడని నొక్కి చెప్పాం.

రెండవది, ప్రస్తుత యుగము అంతమయ్యేవరకు దేవుడు రాజ్యమును స్థాపించడని 15, 17 వచనాలు ఉపదేశించడం లేదు. ప్రకటన ప్రారంభ వచనాల్లో, "రాజ్యములో ... పాలివాడనని" యోహాను తన్నుగూర్చి తెలుపుకున్నాడు (1:9). దేవుడు నిరంతరం తన సృష్టిమీద ఏలుబడి చేస్తున్నందున, ఆయనకు రాజ్యము నిరంతరం ఉండనే ఉంది.[15] పైగా, పాత నిబంధనలో ప్రవచింపబడిన ప్రత్యేకమైన మెస్సీయ రాజ్యము అప్పటికి స్థాపింపబడియే ఉంది.

బాప్తిస్మమిచ్చు యోహాను, ప్రభువైన యేసువారి పరిచర్య కాలంలో మెస్సీయ రాజ్యము "సమీపంగా" ఉంది (మత్తయి 3:2; 4:17). తన అనుచరుల జీవిత కాలంలో తన రాజ్యం "శక్తితో వస్తుందని" యేసు తెలిపారు (మార్కు 9:1). ఆయన ఆరోహణము తరువాత వచ్చిన తొలి పెంతెకొస్తు దినాన పరిశుద్ధాత్మ దిగి వచ్చుటతో "శక్తి" వచ్చింది (అపొస్తలుల కార్యములు 1:8; 2:1–4). యేసు దేవుని కుడిపార్శ్వమున ఆసీనులై ఏలుబడి చేస్తున్నట్టు పరిశుద్ధాత్మ యొక్క రాకయే రుజువుగా ఉంది.[16] "క్రీస్తు తన సింహాసనం మీద ఆసీనుడగుటతో ఏలుబడి ప్రారంభమైనట్టు" G. R. Beasley-Murray అన్నారు.[17] "పునరుత్థానుడును, ఆరోహణుడునైన యేసు ప్రభువుగాను, మెస్సీయగాను దేవుని కుడిపార్శ్వమున సింహాసనాసీనుడుగా చేయబడినట్టు" George Ladd ఏకీభవిస్తున్నాడు (అపొస్తలుల కార్యములు 2:34–36; హెబ్రీయులకు 1:3; ప్రకటన 3:21).[18] అపొస్తలుల కార్యములు 2 మొదలు, రక్షింపబడినవారు అనుకోకుండగనే క్రీస్తు రాజ్యపు పౌరులుగా మారిపోతారు (కొలొస్సయులకు 1:13).

క్రైస్తవ యుగాంతమందు దేవుడు ఏలనారంభిస్తాడనిగాని, భవిష్యత్తులో మెస్సీయ రాజ్యం స్థాపింపబడుతుందనిగాని 15, 17 వచనాలు బోధించక పోయినట్టయితే, అవి బోధించేది ఏమి? అవి బోధించేదేమంటే – ఏదో యొక దినాన దేవుని ఏలుబడికి ఉండే ప్రతిఘటన అంతా అణచివేయబడుతుంది. ఒక దినాన జనులందరు దేవుని సర్వాధి పత్యాన్ని గుర్తిస్తారని అవి బోధిస్తున్నాయి (రోమా 14:11 చూడు). దేవుని కార్యం యొక్క అంతిమ విజయాన్ని అవి కొనియాడుతున్నాయి!

పోరు ఘోరంగా ఉండబోతుంది, కాని విజయం నిశ్చయమని తన ప్రజలు తెలిసికోవాలనేది ప్రభువు కోర్కెయైయుంది. ఒక విజయం తరువాత మరొక విజయం సాధించుకొంటూ, తమ సైన్యాధిపతి నిత్యత్వపు[19] కొండమీద తమ విజయ పతాకం ఎగురవేసేవరకు సంఘము తన విజయ యాత్రను కొనసాగిస్తుంటుంది. T. F. Glasson యిలా వ్రాశాడు,

> "కేకలు వేయుట మినహా అంతా అయిపోయింది" అనే సామెత మనకొకటుంది; పందెము కొంతసేపు పొడిగింపబడినా, ఫలితం అనుకున్నట్టే రాబోతుంది. ఇక్కడ పరిస్థితి అలాటిది. విజయభేరి యింతకు ముందే మోగించబడడమనేది ఒకే వ్యత్యాసం.[20]

## ఉత్సాహపూరితమైన స్తుతియాగం (11:16-18)

జయము ప్రకటింపబడిన తరువాత, మన లేఖన భాగము ఉత్సాహపూరితమైన

స్తుతియాగం కొనసాగుతుంది. ఇంతకు ముందువలెనే, యిరువది నలుగురు పెద్దలు[21] సింహాసనము యెదుట సాగిలపడి దేవుని స్తుతించారు (16 వ.). 4వ అధ్యాయంలో, వారు దేవుని సృష్టికర్తగా స్తుతించారు (10, 11 వచనాలు); 5వ అధ్యాయంలో వారాయనను విమోచకునిగా స్తుతించారు (8–10 వచనాలు); ఇప్పుడు వారాయనను విజేతగాను, రాజుగాను ప్రకటించారు:

> – వర్తమానభూతకాలములలో ఉండు దేవుడవైన ప్రభువా, సర్వాధికారీ, నీవు నీ మహా బలమును స్వీకరించి యేలుచున్నావు గనుక మేము నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. జనములు కోపగించినందున నీకు కోపము వచ్చెను. మృతులు తీర్పుపొందుటకును, నీ దాసులగు ప్రవక్తలకును పరిశుద్ధులకును, నీ నామమునకు భయపడువారికిని తగిన ఫలమునిచ్చుటకును, గొప్పవారేమి కొద్దివారేమి భూమిని నశింపజేయువారిని నశింపజేయుటకును సమయము వచ్చియున్నదని చెప్పిరి (17, 18 వచనాలు).

మిగిలిన ప్రకటన గ్రంథానికి వారి స్తుతిగీతము "విషయసూచికగా" పని చేస్తుంది.[22]

## ప్రభువు సర్వోన్నతుడై ఏలును (17 వ.)

వారు తొలుత దేవుని అత్యున్నతమైన ఏలుబడిని గూర్చి పలికారు: "–వర్తమాన భూతకాలములలో ఉండు దేవుడవైన **ప్రభువా**, సర్వాధికారీ, నీవు నీ మహాబలమును స్వీకరించి యేలుచున్నావు గనుక మేము నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము" (17 వ.). దేవుని పరిపాలన 19వ అధ్యాయంలో చర్చించబడుతుంది (6, 15, 16 వచనాలు చూడు).

"వర్తమానభూతకాలములలో ఉండువాడనే" ప్రయోగంపై దృష్టి నిలుపు. పద ప్రయోగంలో నీకు వ్యత్యాసమేమైనా కన్పించిందా? మొదటి అధ్యాయంలో దేవుడు "–వర్తమాన భూతభవిష్యత్కాలములలో ఉన్నవాడని" సూచింపబడ్డాడు (4వ, 8వ వచనం కూడ చూడు). 4వ అధ్యాయంలో నాలుగు జీవులు దేవుని స్తుతించాయి; "అవి – భూత వర్తమాన భవిష్యత్కాలములలో ఉండు సర్వాధికారియు దేవుడునగు **ప్రభువు** పరిశుద్ధుడు, ... అని పలికాయి" (8 వ.). ఏదియెలాగున్నా, 11:17లో, "భవిషత్కాలములో ఉండు" అనేది విడిచిపెట్టబడింది[23] – ఎందుకంటె, దర్శనంలో, దేవుడు దుష్టులను శిక్షించి నమ్మకస్థులైన వారికి ప్రతిఫలమివ్వడానికి వచ్చియే ఉన్నాడు.

## ప్రభువు నీతిగా న్యాయము తీర్చును (18ఎ, సి వ.)

సృష్టియంతటి మీద దేవుడు తన ఆధిపత్యాన్ని స్థాపించే అవసరమైన ముఖ్యాంశము తీర్పు దినమే. దేవుడు న్యాయవంతుడైన దేవుడని తలంచడానికి కొందరు యిష్టపడరు. అయితే Merrill Tenney యిలా అన్నాడు,

> ప్రేమయైయున్న దేవుడు తీర్పరియైన దేవుడై కూడ ఉండాలి, ఎందుకంటే ఆయన తన ప్రజలను ప్రేమించి అంతం లేకుండ బాధింపబడడానికి ఎలా అనుమతిస్తాడు?

> విడిచిపెట్టబడిన తోటలో హద్దులేకుండ కలుపు మొక్కలు పెదుగునట్లు దుష్టత్వం విస్తరించడాన్ని ఆయన ఎలా అనుమతిస్తాడు? మనుష్యుల క్రియలకు ఆయన తీర్పు తీర్చాలి, తీర్పు దినం లేకుండ నీతిమంతులు ఎన్నడూ గుర్తింపబడరు, దుష్టత్వం శిక్ష పొందకుండనే పోతుంది. ...
>
> ... అసమానత్వము తొలిగింపబడాలనీ, తప్పులు సరిచేయబడాలనీ నీతి ఆదేశిస్తుంది.[24]

ఇరువది నలుగురు పెద్దలు తరువాత దేవుని తీర్పును గూర్చి మాట్లాడారు: "జనములు కోపగించినందున నీకు కోపము వచ్చెను. మృతులు తీర్పు పొందుటకును ... సమయము[25] వచ్చియున్నది" (18ఎ వ.). 13, 17, మరియు 19 అధ్యాయాలలో జనముల ప్రతిఘనటనను మనం చూస్తాం. 14:10; 16:19; మరియు 19:15ల వంటి లేఖన భాగాల్లో దేవుని ఉగ్రత ప్రత్యేకించి కనుపరచబడింది. 20వ అధ్యాయం చివరి భాగంలో తీర్పు "సమయము" ప్రదర్శించబడింది.

జనములు "కోపగించిన" దానికి సంబంధించి, Warren Wiersbe ఈ ప్రత్యేకమైన ప్రశ్ననడిగాడు: "జనములు కోపగించుకొనవలసిన పని ఏమి వచ్చింది?" అతడిలా రాశాడు,

> నిశ్చయంగా ప్రభువు వారిపట్ల మంచిగాను, కనికరముగలవాడుగాను ఉన్నాడు. ఆయన వారి అవసరతలను తీర్చుచున్నాడు (అపొస్తలుల కార్యములు 14:15–17; 17:24–31) ఆయన వారికి పొలిమేరలను ఏర్పరచి, రక్షింపబడే అవకాశాన్ని యివ్వడానికి కృప కలిగి ఆయన తన తీర్పులను ఆలస్యం చేశాడు. అంతకంటె మిన్నగా, లోక రక్షకుడుగా ఉండునట్లు ఆయన తన కుమారుని పంపాడు. ... అంతకంటె మించి ఆయన వారికి మరేమి చేయగలడు?[26]

కీర్తనలు 2 అదే ప్రశ్నను అడిగింది:

> అన్యజనులు ఏల అల్లరి రేపుచున్నారు? జనములు ఏల వ్యర్థమైన దానిని తలంచుచున్నవి? –మనము వారి కట్లు తెంపుదము రండి వారి పాశములను మన యొద్దనుండి పారవేయుదము రండి అని చెప్పుకొనుచు భూరాజులు యెహోవాకును ఆయన అభిషిక్తునికిని విరోధముగా నిలువబడుచున్నారు. ఏలికలు ఏకీభవించి ఆలోచన చేయుచున్నారు (కీర్తనలు 2:1–3).

"జనములు ఎందుకు కోపగించాయి?" అనే ప్రశ్నకు జవాబు – "తమ సొంత మార్గములలో ... నవ యౌవ్వన పిల్లలవలె జనములు ఏ విధమైన ఒత్తిడి లేకుండ ఉండగోరారు అనేది; ... ."[27]

ఒక దినాన, జనముల పిల్లతనపు కోపాన్ని దేవుడు తన నీతి కోపంతో ఎదుర్కొంటాడు. "కోపగించుట" అనేది "కోపము" అని తెనిగించినది ఒకే గ్రీకు పద మూలంనుండి వచ్చాయి (18 వ.). తన తీర్పునందు దేవుడు తనకు యిష్టము వచ్చినట్టు జరిగించేవాడు కాదు; శిక్ష నేరమునకు సరితూగుతుంది (గలతీయులకు 6:7 చూడు). 18వ వచనం చివరి భాగంలో అదే పాయింటు చెప్పబడింది. "భూమిని నశింపజేయువారిని

నశింపజేయుటకు సమయము వచ్చెను" (18సి వ.). కోపగించుకునేవారు దేవుని కోపాన్ని చవి చూస్తారు. నశింపజేసినవారు నశింపజేయబడతారు.

పరిసరపు స్పృహగల సమాజంలో నివసించే మనలాటివారికి ప్రకృతి సిద్ధమైన మూలాలను దుర్వినియోగం చేయడం "భూమిని నశింపజేయుటగా" భావించుతాం. ఈలాటి వర్తింపు చేయవచ్చు గాని, "[ఒకనాడు] మిక్కటమైన వేంద్రముతో కరిగిపోయే" మహా బంతి మట్టితో కూడినదైన భూమి అని పిలువబడేదానికంటే ఎక్కువైన విషయాలు పరిశుద్ధాత్మ మనస్సులో ఉంది (2 పేతురు 3:12).[28] "నశింపజేయు" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి "లేకుండపోవు లేక లయమగు అనే అర్థం వర్తింపదు, కాని 'చెడ్డ స్థితికి మార్చబడు, చెరుపు' (Thayer), చిమ్మట బట్టను పాడుచేసినట్టు (లూకా 12:33), దుష్ట సాంగత్యము మంచి మనస్సును చెరిపినట్టు (1 తిమోతి 6:5)[29] అనేది అర్థం." ఈ లోకాన్ని పాడుచేసినవారిని గూర్చి – నైతిక చెడుగుచేత నింపినవారిని, దేవ దూషణకరమైన దోషముచేత, భక్తిహీనమైన అవిశ్వాసంచేత నింపినవారిని గూర్చి ఆత్మ మాట్లాడాడు.

భూమిని నశింపజేసినవారిని గూర్చిన జాబితా వేస్తే, యోహానునాటి క్రైస్తవులు రోమా సామ్రాజ్యాన్ని అన్నిటికంటె పైన నిలుపుతారు. కాని "చెరుపబడిన మనస్సులున్న" నేటి జనులకు కూడ అది సముచితంగానే వర్తిస్తుంది (1 తిమోతి 6:5; KJV), నీవు, నేను జీవించే ఈ లోకాన్ని పాడుచేయువారు.

**కృప కలిగి ప్రభువు ప్రతిఫలమిస్తారు (18బి వ.)**

దేవుని వ్యతిరేకించినవారి "సంగతి సరిపెట్టడంతోనే" దేవుని తీర్పు దినం ముగించ బడదు. తనవారిని ఆయన గుర్తించి వారికి బహుమానాలు యివ్వడంతో అది ఉత్సాహ భరితంగా ఉంటుంది. "నీ దాసులగు ప్రవక్తలకును పరిశుద్ధులకును, నీ నామమునకు భయపడువారికిని తగిన ఫలము నిచ్చుటకును, గొప్పవారేమి కొద్దివారేమి ..." యిరువది నలుగురు పెద్దలు వర్ణించారు[30] (18బి వ.).

ప్రతిఫలం పొందినవారిని గుర్తించడానికి వినియోగింపబడిన పదాలలో వ్యత్యాసాన్ని చేయవచ్చు. ఉదాహరణకు, క్రైస్తవులందరు పరిశుద్ధులైయుండగా, (దేవుని సేవకు "వేరుపరచబడినవారు"), అయితే క్రైస్తవులందరు ప్రవక్తలు (దేవుని పట్ల మాట్లాడేవారు కారు). ఏదియెలాగున్నా, "దాసులు," "ప్రవక్తలు," "పరిశుద్ధులు," "ఆయన నామమునకు భయపడువారు," మరియు "గొప్పవారేమి కొద్దివారేమి" అనేది అయిదు ఆరు గుంపుల ప్రజలను సూచింపనుద్దేశించలేదు. వారెవరైయున్నారు, వారు ఎట్టి పరిచర్యను జరిగించారు అనే వ్యత్యాసం లేకుండ, లోకంచే వారు "ప్రముఖులుగా" గుర్తింపబడినా లేకున్నా – అందరు ప్రతిఫలం పొందారు.

నీవు చేసే సమస్తాన్ని ప్రభువు ఎరిగి అభినందించి, ఏదో యొక దినాన ఆయన ప్రతిఫలమిస్తాడని గుర్తించడం ఆదరణను కలిగించదా?

సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును ... (మత్తయి

5:12).

ప్రతివాడు తాను చేసిన కష్టముకొలది జీతము పుచ్చుకొనును (1 కొరింథీయులకు 3:8).

... ప్రభువువలన స్వాస్థ్యమును ప్రతిఫలముగా పొందుదుమని యెరుగుదురు (కొలొస్సయులకు 3:23).

... తన్ను [దేవుని] వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా (హెబ్రీయులకు 11:6).

... మీరు పూర్ణ ఫలము పొందునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి (2 యోహాను 8).

ప్రకటన ముగింపు అధ్యాయంలో మన ప్రతిఫలాన్ని గూర్చి సూచనలు యివ్వబడతాం. అయితే నమ్మకస్థులకు ఏవి సిద్ధపరచబడియున్నాయో ఆశ్చర్యకరమైనవాటినన్నిటిని గ్రహించడానికి మన మనస్సులు చాలనివైయున్నాయి. "... దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు" అని వ్రాయబడియున్నది (1 కొరింథీయులకు 2:9). మనకు కలిగియున్న కొన్ని చిట్కాలు ఆశ్చర్యంతోను, అభినందనతోను మనలను నింపుతాయి.

నమ్మకస్థులైనవారికి వాగ్దానం చేయబడిన దేవుని బహుమానం ఆది క్రైస్తవులను కష్టకాలంలో నిలబెట్టాయి. క్లిష్టమైన పరిస్థితులగుండా మనం పయనిస్తున్నప్పుడు మనలను కూడ అవి అలాగే నిలబెట్టగలవు.

## దేవునికి నమ్మకస్థులైనవారికి అభయం (11:19)

మన లేఖన భాగము యొక్క ఆదరణ ముగియలేదు. 19వ వచనంలో స్తుతి చేసిన మాటలకు దేవుని స్పందన ఉంది. తోడనే, పాట నిశ్శబ్దంలోనికి దిగిపోయింది. దేవుని మహిమను కనుపరచు నూతన దృశ్యం యోహాను దర్శనంలో ప్రత్యక్షమయ్యింది:[31]

> మరియు పరలోకమందు[32] దేవుని ఆలయము తెరువబడగా దేవుని నిబంధన మందసము ఆయన ఆలయములో కనబడెను. అప్పుడు మెరుపులును ధ్వనులును ఉరుములును భూకంపమును గొప్ప వడగండ్లును పుట్టెను (19 వ.). (పేజీ 156 చూడు).

యూదుల భావంతో ఎరుకైయున్నవారి హృదయాలకు ఈ దర్శనము తప్పక ఆశ్చర్యాన్ని ఆనందాన్ని కలిగియుంటుంది. పాత నిబంధన రూప చిత్రాలతో పరిచయం లేనివారికి కొంత వివరణ అవసరమైయుంటుంది:

నిర్గమకాండము 25:10-22 నిబంధన మందసాన్ని గూర్చి తెలియజేస్తుంది. రమారమి 4 అడుగుల పొడవు $2\frac{1}{2}$ అడుగుల ఎత్తు, వెడల్పులు గల కొయ్యపెట్టె

బంగారంతో తాపబడియుంటుంది.[33] ఆ పెట్టిపై మూత "కరుణాపీఠమని" పిలువబడు తుంటుంది. కరుణాపీఠంవైపు చూస్తున్నట్టున్న రెండు కెరూబుల[34] బొమ్మలు దానిపై చెక్కబడియుంటాయి. ఆ మందసాన్ని గూర్చి దేవుడు మోషేకు యిలా వాగ్దానం చేశాడు: "అక్కడ నేను నిన్ను కలిసికొని కరుణాపీఠముమీద నుండియు, శాసనములుగల మందసము మీదనుండు రెండు కెరూబుల మధ్య నుండియు ... నీకు తెలియచెప్పెదను" (నిర్గమకాండము 25:22). యూదుల మనస్సుకు, మందసము దేవుని మహిమకు ప్రసన్నతకు పర్యాయపదాలుగా నిలుస్తాయి.

పది ఆజ్ఞలు వ్రాయబడియున్న పలకలు రెండు మందసంలో పెట్టబడి ఉంటాయి (ద్వితీయోపదేశకాండము 10:3-5).[35] ఈ ఆజ్ఞలు ఇశ్రాయేలీయులతో దేవుడు చేసిన నిబంధన యొక్క ముఖ్య సూత్రాలైయున్నాయి (ద్వితీయోపదేశకాండము 5:2-22 చూడు), అందువలన దీనిని "నిబంధన మందసమన్నారు."[36] యూదులకు "నిబంధన" అనేది ప్రశస్తమైన పదమైయుంది.[37]

> "నిబంధన" అనే పదం నిరంతరమైనదియు నమ్మదగినదియునైన దేవుని వాగ్దానమును ఇశ్రాయేలీయులకు పాత నిబంధనలోని ఏ యితర పదంకంటెను ఎక్కువగా గుర్తు చేస్తుంది. నిబంధన భాషలో "నేను వారితో నిత్య నిబంధన చేయుదును" అంటూ మెస్సీయ రక్షణ కొరకు యిర్మీయా నిరీక్షించి పలికాడు (యిర్మీయా 32:40; RSV) అంతటి విలువైన పదం గుర్తు చేయబడింది, తిరిగి చెప్పబడింది.[38]

మొదటి గుడారములోని అతి పరిశుద్ధమైన స్థలంలో[39] మందసం ఉంచబడింది (నిర్గమకాండము 26:33, 34), తరువాత అది దేవాలంలోనికి తేబడింది (1 రాజులు 8:6).[40] ఒక మనిషి (ప్రధాన యాజకుడు) సంవత్సరమునకు ఒక్కసారి (ప్రాయశ్చిత్త దినాన) తెర దాటి అతి పరిశుద్ధ స్థలంలో తన కొరకు, ప్రజల కొరకు ప్రాయశ్చిత్తం చేయబోవు దినాన దాన్ని దర్శిస్తాడు (లేవీయకాండము 16:11-17; హెబ్రీయులకు 9:7 చూడు). దేవుని సన్నిధిని ప్రవేశించి ప్రశస్తమైన మందసాన్ని చూచేదానికి అనుమతింప బడడంకంటె యూదా మతంలో అధికమైన ఘనత మరి ఏదీ ఉండదు.

ఈ పూర్వ గాధను మనస్సులో ఉంచుకొని,[41] ఈ దృశ్యం తొలి పాఠకులకు బయలు పరచినప్పుడు కలిగే మహా ఆనందమును ఊహించి చూడు: "మరియు పరలోకమందు దేవుని ఆలయము తెరువబడగా దేవుని నిబంధన మందసము ఆయన ఆలయములో కనబడెను" (19ఎ వ.). అతి పరిశుద్ధ స్థలము తెరువబడి ఉండగా దేవుని వ్యక్తిగతమైన ప్రసన్నత అందుబాటులో ఉంది (21:3),[42] వాగ్దానములను నెరవేర్చు నిబంధన దేవుడని మందసమే గుర్తు చేస్తుంది.

పరలోకము యొక్క అత్యంత ఆకర్షణ బంగారు వీధులు, మెరయు నదులు, ఎక్కడే కానని వృక్షాలు కావు. కాని నమ్మదగిన మన ప్రభువు యొక్క సన్నిహితమైన ప్రసన్నతయై యుంది. "అప్పుడు - ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది, ఆయన వారితో కాపురముండును" (21:3)!

దేవుని శక్తియు బలమును కనుపరచు పరలోక సంబంధమైన సాంకేతిక విధానంతో

ఈ భాగము ముగించబడుతుంది: “అప్పుడు మెరుపులును ధ్వనులును ఉరుములును భూకంపమును గొప్ప వడగండ్లును పుట్టెను” (19బి వ.).[43]

## ముగింపు

“చివరి బూర” యొక్క దర్శనమది. ఒకవిధంగా, చివరి బూర యొక్క దర్శనపు ముగింపును మనం చూడలేదు; ఎందుకంటె, ముందుగానే తీర్మానింపబడినట్టు, ఏడవ బూర మిగిలిన పుస్తకానికి ముఖ్యంగా ఏడు ఉగ్రత పాత్రలకు పరిచయంగా పని చేస్తుంది. “బూర మ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము” అనే సమయానికి సంబంధించి ఆశ్చర్యంతో నింపబడడానికి తగినంత మనం చూచాం (1 కొరింథీయులకు 15:52బి)! Glen Pace[44] యొక్క తండ్రి సమాధిమీద ఈ మాటలు కన్పిస్తాయి, “మహిమాయుక్తమైన పునరుత్థానము యొక్క నిరీక్షణలో.”

ఆంగ్ల ఏలికల మరణ సంబంధిత ఆచారంలో Winston Churchill సమాధి కార్యక్రమం ముగియబోతున్నప్పుడు బూరలు మోగింపబడ్డాయి. అప్పుడు Churchill కోరుకున్నట్టు సైనికులు మేల్కొలిపే బిగిల్ ఊదబడింది. పునరుత్థానానికి సంబంధించి Churchill విశ్వాసాన్ని అది స్థిరపరచుతుంది. కడ బూరకొరకు నీవు కనిపెట్టుతావా లేక నీవు దానికి భయపడతావా?

హింసింపబడుతున్న క్రైస్తవులను ప్రోత్సహించడానికి ఏడవ బూర యొక్క దర్శనము యివ్వబడింది. వారి శత్రువులు వారిని చంపవచ్చు, కాని వారు వీరిని ఓడించలేరని వీరు ఎరగాలనేది దేవుని కోర్కెయై ఉంది. “అంత హీనమైన సంగతులే కడపటి సంగతులు” కావన్నట్టు తన ప్రజలు ఎరగాలని ఆయన కోరుతున్నాడు.[45] వారు నమ్మకముగా కడవరకు నిలిచినట్టయితే, అంతములో విజయం వారిదేనని వారు ఎరగాలనేది ఆయన యిష్టమైయుంది!

ఏడవ బూర ఊదబడినప్పుడు, అది నీకు విజయ దినమా లేక ఓటమి దినమా? ప్రభువు రాకడకొరకు నీవు సిద్ధపడకున్నట్టయితే, సిద్ధపడడానికి యిదే శుభ దినం![46]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

Merrill C. Tenney, *Proclaiming the New Testament: The Book of Revelation*లో 11వ అధ్యాయం మీద ఒక పాఠాన్ని ప్రచురించాడు. దాని చర్చనీయాంశం “The Everlasting Kingdom.” ఇందులో మూడు ప్రధానాంశాలున్నాయి: (1) రాజ్యము యొక్క శక్తి, (2) రాజ్యము యొక్క ప్రోగ్రాం, మరియు (3) రాజ్యము యొక్క స్థిరత్వం.

---

సూచనలు

[1]“అయ్యో” అనే ప్రకటనలో గుప్తమైనదేమంటే తరువాత వచ్చే ప్రతి ఒక్క “అయ్యో” దాని ముందున్న దానికంటె ఎక్కువ చెడ్డదైయుంటుంది. ఒకవిధంగా, మూడవ అయ్యో అన్నిటికంటె మిక్కిలి విపత్కరమైనదైయుంటుంది “ఎందుకంటె

దానినుండి యింకే విన్నపంలేదు" (Michael Wilcock, *I Saw Heaven Opened: The Message of Revelation,* The Bible Speaks Today Series [Downers Grove, Ill.: Intervarsity Press, 1975], 107). [2]"పెద్ద సందేశంతో చిన్న పుస్తకం" అనే పాఠం చూడు. [3]రోమా సామ్రాజ్యం మీద దేవుని కార్యం విజయం పొందిందనే చిత్రం మాత్రమే 11:15–19 సాధ్యం కావచ్చు కాని సమస్త సంగతులు ముగింపుకు భాష ఎక్కువ అనుకూలంగా ఉంది. ఉదాహరణకు, భూతవర్తమాన కాలంలో ఉన్నవాడుగా చిత్రింపబడ్డాడే గాని భవిష్యత్కాలములో ఉండువాడుగా గుర్తింపబడలేదు (17 వ.) అంటే, ఈ వర్ణనలో లోకం యొక్క అంతానికి మనం చేరుకున్నట్టి భావనను అది మిగిల్చుతుంది. (ఈ పాఠంలో 17వ వచనపు నోట్సు చూడు). పరిచయ భాగంలో మనం ప్రస్తావించుకున్నట్టే, ప్రకటన గ్రంథంలో, మనం మాటి మాటికి లోకాంతానికి చేరుకుంటాం – మరలా తిరిగిపోయి మరొక దృష్టినుండి విషయాన్ని ప్రారంభిస్తాం. "చివరి సంగతులనేవి" ఈ దృష్టిలో, 12వ అధ్యాయం యేసు జననంతో ఆరంభమౌతుంది. [4]హెడ్డింగ్స్, సబ్ హెడ్డింగ్స్‌గా ఈ పాఠంలో ఉన్నవి Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 600-1నుండి తీయబడ్డాయి. [5]W. B. West Jr., *Revelation Through First-Century Glasses,* edited by Bob Prichard (Nashville: Gospel Advocate Co., 1997), 85. ఈలాటి కామెంటునే George Eldon Ladd చేశాడు, *A Commentary on the Revelation of John* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1972), 161. [6]మన "ప్రభువు రాజ్యము" అనే ప్రయోగంలో "రాజ్యము" అనే పదం ఆది భాషలో లేదు. వ్యాకరణంలో అది వినియోగించబడింది. [7]"ప్రభువు" (యజమానుడు, పరిపాలకుడు) అనేది తండ్రినైనా, కుమారునైనా సూచించవచ్చు. ఈ సందర్భములో తండ్రికి వర్తిస్తుంది. [8]"ఆయన క్రీస్తు" అంటే (అక్షరార్థంగా, "ఆయన అభిషిక్తుడని") అనేదే పాత నిబంధనలో మెస్సీయ భాషయై ఉంది (కీర్తనలు 2:2 చూడు). క్రీస్తునందు నెరవేర్చబడింది. [9]ఇక్కడ "ఆయన" అనేది తండ్రిని సూచిస్తుందా, కుమారుని సూచిస్తుందా? 1 కొరింథీయులకు 15:24–28ని బట్టి, "ఆయన" అంటే తండ్రియేనని ధైర్యంగా అన్నారు – వారు రైటు కావచ్చు. మరోవైపు, మన లేఖన భాగంలో రాజ్యం యిద్దరికి సంబంధించినట్టు "మన ప్రభువునకును," "ఆయన క్రీస్తుకును" అని అంటుంది. అంటే సమిష్టిగా ఏలుబడి చేయడం. "ఏకవచనం … emphasizes the unity of this joint sovereignty" (Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977], 231). G. R. Beasley-Murray తండ్రి లేక కుమారుడు అనే ప్రశ్న యోహానుకు అవసరం లేనట్టుంది. ఎందుకనగా యోహానుకు "ప్రభువు మరియు క్రీస్తు" అనేవి వేరుచేయలేనంత ఐకమత్యం కలిగియున్నాయి (G. R. Beasley-Murray, *The Book of Revelation,* The New Century Bible Commentary Series [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1974], 189). [10]కీర్తనలు 2 "రాజరికపు కీర్తనగా" వేరుచేయబడి, ఇశ్రాయేలులో రాజరికపు సందర్భాల్లో, అంటే, నూతనమైన రాజుకు కిరీటం పెట్టబడేటప్పుడు వినియోగించేవారు. ఈ కీర్తనలో కన్పించే రాజుల తిరుగుబాటు, క్రొత్తగా రాజు ఏర్పరచబడినప్పుడు, వానిని కూలద్రోయడానికి వెలుపలివారు చేసే ప్రయత్నాన్ని అది సూచిస్తుంది. ఈ అర్థంతో పాటు, ఈ కీర్తన మెస్సీయకు సంబంధించినదాన్ని సూచిస్తుందని, రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువు. కీర్తన 2 తరచుగా క్రొత్త నిబంధనలో కోట్ చేయబడింది.

[11]Ladd, 161. [12]అవసరమైతే, అపవాదికున్న అధికారమంతా దేవుడు వానికి అనుమతి యిచ్చినంతవరకు మాత్రమే అని చెప్పి ఆగిపోవచ్చు – సాతానుగాని, వాని ఏజెంట్లుగాని లోకంలో వినియోగించే అధికారము దేవుని ఉద్దేశాలు నెరవేర్చబడడానికి మాత్రమే. ఏదియెలాగున్నా, ప్రకటన 11:15–19లోని సందేశాన్ని అర్థం చేసికొనడానికి యింతటి లోతైన భావాన్ని గ్రహించనక్కర ఉండదు. [13]KJVలో "రాజ్యములు" అనే బహువచనం ఉంది. చేతిప్రతుల సాక్ష్యం "రాజ్యము" అనే ఏకవచనాన్ని యిష్టపడుతుంది. [14]వాస్తవంగా, వచనం 17లో భూతకాలం ఉపయోగింపబడింది. "మరియు పాలించెను" అని లేఖనం అంటుంది. (KJV చూడు. NASBలో మార్జిన్ నోట్సు చూడు, "[అక్షరార్థంగా], *didst reign*" అని అంది.) [15]"రాజ్యము" అంటే ప్రాథమికంగా "ఏలుబడి, పరిపాలన, ఆధిపత్యం." [16]"ఒక విధంగా" యేసు నేడు పాలిస్తున్నట్టు అనేకమంది వెయ్యేండ్ల పరిపాలనా వాదులు అంగీకరిస్తారు. కాని యెరూషలేము నగరములో యేసు భూమిమీదికి తిరిగి వచ్చి ఏర్పాటు చేస్తాడని వారు ఊహించే మెస్సీయ రాజ్యం యింకా రాలేదని వారంటారు. యేసు నేడు తన రాజ్యం మీద ఏలుబడి చేస్తున్నట్టు బైబిలు ఉపదేశిస్తుంది. [17]Beasley-Murray, 189. [18]Ladd, 162. [19]ఈ వాక్యము West, 85-86నుండి సేకరించబడింది. [20]T. F. Glasson, *The Revelation of John,* The Cambridge Bible Commentary on the New English Bible Series (Cambridge, England: Cam-

bridge University Press, 1965), 71.

[21]యిరువది నలుగురు పెద్దలపై కామెంట్స్ కొరకు “సంగతులను అవలోకనంలో ఉంచుట” అనే పాఠం చూడు. [22]Wiersbe, 600. [23]The KJVలో “and art to come” అని ఉంది. అయితే ఈ ప్రయోగము చేతిప్రతుల సాక్షాధారంతో సపోర్టు చేయబడలేదు. [24]Merrill C. Tenney, *Proclaiming the New Testament: The Book of Revelation* (Grand Rapids, Mich.: Baker Book House, 1963), 58. [25](సమయము) “కాలము” అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం *kairos* అనేది తరచుగా “తగిన సమయమును” సూచిస్తుంది. [26]Wiersbe, 600. [27]Ibid. (నొక్కి పలికింది అతనిది.) [28]భద్రం చేయాలనే ప్రయాసలను నేను చులకన చేయడం లేదు, కాని విషయాలను సరియైన దృష్టిలో ఉంచ ప్రయత్నించాను. శిథిలమైపోయే ఈ భూమిని గూర్చి బహు ఎక్కువ మంది అక్కర కలిగియున్నారు, కాని “నూతన భూమిని గూర్చి” కాదు (ప్రకటన 21:1). నూతన (ఆత్మసంబంధమైన) దేహాలకు (నూతన ఆత్మసంబంధమైన) నివాసము. [29]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 263. C. G. Wilke and Wilibald Grimm యిచ్చిన *“diaphtheiro”* నిర్వచనాన్ని Hailey కోట్ చేస్తున్నాడు. *A Greek-English Lexicon of the New Testament*, trans. and rev. Joseph H. Thayer (Edinburgh, Scotland: T. & T. Clark, 1901; reprint, Grand Rapids, Mich.: Regency Reference Library, n.d.), 143. [30]“కొద్దివారేమి గొప్పవారేమి” అనే ప్రకటనలో ప్రయోగం కొరకు 13:16; 19:5; 20:12లను చూడు.


[31]ఈ వాక్యము Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* (Nashville: Abingdon Press, 1993), 71నుండి సేకరించబడింది. ఈ సమయం యోహాను దేవాలయంలో కేవలం క్షణిక దర్శనాలు మాత్రమే అనుమతింపబడినట్టున్నాడు. 15:5లో అది తిరిగి తెరువబడుతుంది. [32]గతంలో యోహాను కొలిచిన దేవాలయానికిని (11:1, 2) పరలోకములో ఉన్న దేవాలయానికిని మధ్య వ్యత్యాసం చూచాం. “మనము సరితూగుతామా?” అనే పాఠం చూడు. పరలోకములోని దేవాలయం ప్రకటనలో తరచుగా ప్రస్తావింపబడింది (3:12; 7:15; 14:15, 17; 15:5, 6). [33]మందసము $2^1/_2$ మూరల పొడవు, $1^1/_2$ మూరల వెడల్పు $1^1/_2$ మూరల ఎత్తు. మూర అంటే రమారమి 18 అంగుళాలు. [34]కెరూబులను గూర్చిన క్లుప్త చర్చకు నాలుగు జీవులను గూర్చిన సూచనలను “సంగతులను అవలోకనములో ఉంచుట” అనే పాఠంలో చూడు. [35]రాతి పలకలతో పాటు, మన్నాగల పాత్ర, చిగిరించిన అహరోను కర్ర అందులో ఉంచబడ్డాయి (నిర్గమకాండము 16:32–34; సంఖ్యాకాండము 17:10; హెబ్రీయులకు 9:4). ఏదో ఒక సమయంలో, దానిలోనుండి అవి తొలిగించబడ్డాయో, పోయాయో (1 రాజులు 8:9). [36]“నిబంధన మందసము” అనే ప్రయోగము సంఖ్యాకాండము 10:33; 14:44; ద్వితీయోపదేశకాండము 10:8; 31:9, 25, 26. పది ఆజ్ఞలుగల పలకలు “సాక్ష్యము” (నిర్గమకాండము 31:18) అని పిలువబడినందున, మందసము “నిబంధన మందసము” అని పిలువబడింది (నిర్గమకాండము 25:22; 26:33, 34; లేవీయకాండము 16:13లో వలె). [37]“నిబంధన” అనేది రెండు పక్షాల మధ్యగల ఒడంబడికను సూచిస్తుంది. పాత నిబంధన ఇశ్రాయేలీయులతో దేవుని ఒప్పందమైయుంది. క్రొత్త నిబంధన దేవునికిని క్రైస్తవులకును మధ్యగల ఒడంబడికయైయుంది. ఆయన పక్షమైనది దేవుడు ఎల్లప్పుడును నమ్మకమైనదిగా నిలుపుకున్నాడు, నిలుపుకుంటాడు. [38]Earl F. Palmer, *1, 2, 3 John & Revelation*, The Communicator’s Commentary Series, vol. 12 (Dallas: Word Publishing, 1982), 197. [39]దాని ఆరంభ చరిత్రలో, దేవుడు వారిని నడిపిస్తున్నాడనే వాస్తవానికి, అప్పుడప్పుడు నిబంధన మందసము ఇశ్రాయేలీయులకు ముందుగా కొనిపోబడేది. (ఉదాహరణకు, యెహోషువ 4:9, 10; 6:1–20 చూడు.) తరువాత, అది అతి పరిశుద్ధ స్థలంలో ఉంచబడేది. [40]దేవాలయమును గూర్చిన పటాన్ని చూడు.

[41]ఇశ్రాయేలు రాజ్యము యొక్క చివరి దినాల్లో, మందసం పోయింది. యూదుల పారంపర్యం ప్రకారం, దేవాలయంతో మందసం నాశనం చేయబడకుండ దాచబడిందట. క్రీ.పూ. 586లో బబులోనీయులు దేవాలయాన్ని యెరూషలేము పట్టణాన్ని ధ్వంసం చేసినప్పుడు (2 రాజులు 25:9) మందసం పాడుచేయబడియుండవచ్చు. దేవాలయపు యితర సొత్తును దోచుకొనిపోయినప్పుడు ఐగుప్తు రాజు మందసాన్ని కొనిపోయినట్టు కొందరు తలంచుతారు (1 రాజులు 14:25, 26). (భౌతిక మందసానికి ఏమి సంభవించింది అనేది ప్రాముఖ్యం కాదనుకో. ప్రకటన 11 పరలోకంలో ఉన్న మందసాన్ని గూర్చి మాట్లాడుతుంది.) [42]యేసు సిలువలో మరణించినప్పుడు, దేవాలయపు తెర చినిగిపోయింది (మత్తయి 27:51), దేవుని సముఖానికి మార్గం తెరువబడినదాన్ని సూచిస్తూ (హెబ్రీయులకు 10:19–22 చూడు). మనం కడకు పరలోకానికి చేరుకున్నప్పుడు, యేసు మనకొరకు ఏర్పరచిన దాని సంపూర్ణతను మనం కనుగొంటాం. [43]ప్రకటనలో మనం అనేకసార్లు

చూచినట్లు యివి దేవుని న్యాయమునకును శక్తికిని గురుతులైయున్నాయి. దేవుని నిబంధన ప్రేమకును ఆయన నీతి కోపమునకును గురుతులుగా ఈ లేఖన భాగము కలుపుతుంది. [44]Glen Pace, Judsonia, Arkansas క్రీస్తు సంఘ ప్రసంగీకుడైయున్నాడు. [45]John Risse, "The Church of Prophets and Martyrs," Southern Hills church of Christ, Abilene, Texas, ఏప్రిల్ 7, 1991న చేసిన ప్రసంగంనుండి Churchill ఉదాహరణ మరియు కొటేషన్ తీయబడింది. [46]ఈ పాఠాన్ని నీవు ప్రసంగంగా వాడినట్టయితే, శ్రోతలు ప్రభువు రాకడకు ఎలా క్రైస్తవుడై సిద్ధపడాలో జ్ఞాపకం చెయ్యి (మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 2:38; గలతీయులకు 3:26, 27) తప్పిదం చేసిన దేవుని బిడ్డ ఎలా పునరుద్ధరింపబడాలో చెప్పు (అపొస్తలుల కార్యములు 8:22; యాకోబు 5:16; 1 యోహాను 1:9).

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. "బూరలు హెచ్చరించడానికని" మాటి మాటికి నొక్కి చెప్పాం, బూరలు ప్రకటించ డానికి కూడ వినియోగింపబడినట్టు చూచాం. ఏడవ బూరలో కొంత హెచ్చరిక ఉండగా, మారుమనస్సు పొందకుండ దేవుని వ్యతిరేకించువారికి ఏమి సంభవిస్తుందో అది తెలుపుతుంది. దేవునికి నమ్మకమైనవారి గతిని గూర్చి కూడ అది తెలుపుతుంది. ఈ ప్రకటనను నీవు ఎలా సంగ్రహం చేస్తావు?
2. ఈ పాఠం ప్రకారం, 11:15, మరియు 11:17 ఏమి ఉపదేశిస్తాయి – వేటిని ఉపదేశించవు?
3. 17వ వచనంలోని దేవుని గూర్చిన వర్ణనలో "భవిష్యత్ కాలములో ఉండు" అనేది విడిచిపెట్టడంలో ఏదైనా ప్రాముఖ్యత ఉన్నట్టు నీవు తలంచుతావా?
4. దేవుడు న్యాయవంతుడును కనికరముగల దేవుడని నొక్కి చెప్పడం ఎందుకు ప్రాముఖ్యం?
5. 11:14–19లో దేవుని తీర్పుకు సంబంధించి, "నేరమునకు శిక్ష ఎలా తగియుంటుంది"?
6. "భూమిని నశింపజేయువారనే" ప్రయోగాన్ని నీవు చదువునప్పుడు, నీవు ఎవరిని గూర్చి తలంచుతావు?
7. దేవుడు మన ప్రయాసలకు ప్రతిఫలమిస్తాడనేది నీకు ఆదరణ కలిగిస్తుందా? (మనం రక్షణను సంపాదించుకోలేమనే బైబిలు ఉపదేశంతో ఫలము పొందే భావనను ఎలా సమన్వయం చేస్తావు?)
8. "నిబంధన" అంటే భావమేమి? యూదులకు ఈ పదం ఎందుకు ఆదరణను కలిగిస్తుంది? మనకు అది ఎలా ఆదరణను తెస్తుంది?
9. భౌతికమైన నిబంధన మందసాన్ని గూర్చియు – పరలోకంలో దానికి సంబంధించిన దాని ప్రాముఖ్యతయు తెలుపుము.
10. "కడ బూర" మ్రోగింపబడడానికి ఒకడు సిద్ధంగా ఉండకపోతే, అతడు లేక ఆమె ఏమి చేయాలి?



నిబంధన మందసం (11:19)